


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 14TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 224 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 14 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 224 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

**అటవీ అధికారులకు డిప్యూటి సిఎం సూచన**

అమరావతి,నవంబర్13 ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ పక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

**కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం**

**హైదరాబాద్, నవంబర్13**(అక్షరం న్యూస్) ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు

➤ మిగతా 2వ పేజిలో..



## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

**పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున**

**హైదరాబాద్, నవంబర్13 :** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో



➤ మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం
- 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి



**హైదరాబాద్,నవంబర్13 :** (అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




న్యూఢిల్లీ, నవంబర్13 (అక్షరం న్యూస్) : హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,నవంబర్13** (అక్షరం న్యూస్) **:** తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో

## ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసంరెడీ అయిన ముష్కరులు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు



**న్యూఢిల్లీ, నవంబర్13 :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని

➤ మిగతా 2వ పేజిలో..

## పెరుగుతున్న చలి తీవ్రత

**సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు**

**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**



**హైదరాబాద్/ ఆదిలాబాద్, నవంబర్13 :** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల

➤ మిగతా 2వ పేజిలో..

## బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధం

- ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం
- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే




**న్యూఢిల్లీ, నవంబర్13 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పక్రియకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఈ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు జరుపుతారు. అనంతరం అంటే.. 8.30 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభమవుతుంది. అందుకోసం 243 రిటర్నింగ్ అధికారులు, 243 పరిశీలకుల ఈ ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో- ఆబ్జర్వర్లతో సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందుకోసం ఎన్నికల సంఘం 4,372 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికిపైగా ఏజెంట్స్ సైతం ఈ లెక్కింపు పక్రియను పర్యవేక్షిస్తారు. రాష్ట్రంలోని

➤ మిగతా 2వ పేజిలో..

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి...**

ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

**మొదటిపేజీ తరువాయి...**

సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ఃాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

# బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. నవంబర్ 6వ తేదీన 121 స్థానాలకు, నవంబర్ 11వ తేదీన 122 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రెండు విడతల్లో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. దీంతో 67.13 శాతం పోలింగ్ నమోదయింది. 1951 తర్వాత.. ఆ రాష్ట్రంలో ఇంత భారీగా పోలింగ్ నమోదకావడం ఇదే తొలిసారి. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందంటూ ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనే దానిపై శుక్రవారం సాయంత్రానికి స్పష్టత రానుంది. మరో వైపు ఈ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా ఇదేరోజు ప్రకటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అందులో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సైతం ఉంది. ఈ అసెంబ్లీ స్థానానికి మంగళవారం అంటే.. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికను నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**మొదటిపేజీ తరువాయి...**

డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**మొదటిపేజీ తరువాయి...**

విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల పక్రియ మొదలుకానుంది.

# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

**మొదటిపేజీ తరువాయి...**

మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ.ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

**మొదటిపేజీ తరువాయి...**

లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

**మొదటిపేజీ తరువాయి.. :** పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

- **హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి**
- **గెలుపుపై ఎవరి అంచనాలు వారివే**
- **ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం**

**హైదరాబాద్, నవంబర్13 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించ నున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు ఆమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

# హైదరాబాద్‌లో హై అలర్ట్

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు**

**పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు**

**హైదరాబాద్, నవంబర్13 :** భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఃాగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# లంచం అడిగితే 1064 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వండీ

- సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము
- లంచం అడిగిన తీసుకున్న ఇచ్చిన నేరమే
- కరీంనగర్ ఎసిబి డీఎస్పీ విజయ్ కుమార్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 13 (అక్షరం న్యూస్): ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1064 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో అవినీతి లంచగొండితనం అతి పెద్ద సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాన్ని అరికట్టే శక్తి మన అందరిపై ఉన్నదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. లంచం అడగడం లంచం తీసుకోవడం లంచం ఇవ్వడం కూడా నేరమని పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ధైర్యంగా వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసి వారి పేర్ల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అన్నారు. 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పుడే అవినీతి రహిత తెలంగాణ సాధ్యమన్నారు. మన తెలంగాణను స్వచ్ఛంగా న్యాయంగా అవినీతి రహితంగా మార్చే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

# అక్రమ ఇసుక రవాణా.. పట్టుకున్న పోలీసులు!



శంకరపట్నం/కరీంనగర్/ నవంబర్ 13/అక్షరం న్యూస్:-

శంకరపట్నం మండలం లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు. వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గూడెం బాలకృష్ణ ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మక్త ఎక్స్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కి తరలించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# మహిళ ఆచూకీ తెలియడం లేదు


- మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణానికి చెందిన కాల్వ సుమలత గురువారం నుండి కనిపించడం లేదని సుమలత కొడుకు కాల్వ అభిలాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణానికి చెందిన కాల్వ శ్రీధర్ ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా శ్రీధర్ భార్య సుజాత కిరాణం షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. గత ఆరు నెలలుగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఉంది. గురువారం రోజున సుమారు ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని సమీప కుటుంబ సభ్యుల ఇండ్లలోకి వెళ్లిందని ఆరా తీసిన గాని ఆచూకీ లభించడం లేదని సుజాత కుమారుడు శ్రీధర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు.


# మృతుని కుటుంబానికి పరామర్శ



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 13:

మండలంలోని గబ్బెటలో రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన కాం గ్రెస్ నాయకుడు గైని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మినుముల వెంకట రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చర్చి ప్రారంబోస్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ అయూబ్





వరంగల్ జిల్లా / వరంగల్ / నవంబర్ 13/ అక్షరం న్యూస్ -:

వరంగల్ నగరంలో 18వ డివిజన్ యందు గంధం అరుణ్ జేమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా చర్చి నిర్మాణం జరిగినది. ఇట్టి నూతన చర్చిని ప్రారంభ కార్యక్రమంలో పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మహమ్మద్ అయూబ్ అన్నారు. అదేవిధంగా నూతన చర్చ్ నిర్మాణం కై కష్టపడ్డ అరుణ్ జేమ్స్ కి మరియు వారి కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ కృప బాప్టిస్ట్ చర్చి సభ్యులందరికీ అదే విధంగా ఏసుక్రీస్తు యొక్క నమ్మకస్తులైన మీ అందరికీ నూతన చర్చి ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ గంధం అరుణ్ జేమ్స్ దంపతులకు శాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ చర్చి నిర్మాణంలో పునాదినాడు మరియు నేడు ప్రారంభోత్సవంలో కూడా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం క్రిస్టియన్ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగినది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదాటి అనిల్ , ఐత క్రాంతి , సందేలా లాజరస్ మరియు క్రిస్టియన్ సోదరులు ప్రేమ్ కుమార్ , ఎమ్మెస్ రాజు , సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన మహిళలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామంలో మూడవ వార్డు కాలనీవాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ఖాళీ బిందెలతో తీర్చిన తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో రెండో వార్డులు త్రాగునీటి కోసం ఎదుర్కొంటున్న కష్టాలు ఎవరికీ కనబడటం లేదని గ్రామంలో అనేక లక్షణ కేటాయించి త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని చెప్పిన వ్యక్తులు ఇప్పటికీ ఎన్ని రోజులు అవుతున్న తమ కష్టాలు తీరడం లేదని మంత్రిల కోసం దూర ప్రాంతాలపై తెచ్చుకునే పరిస్థితి దాపురించిందని గ్రామపంచాయతీ పంపు గత 5 రోజులుగా పని చేయకపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు నీళ్లు రాకపోవడంతో ప్రజలు దూర ప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు గ్రామంలో ఉన్న పంపు చెడిపోయి 5 రోజులైనా అధికారులు స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు, నీటి శాఖ సిబ్బంది తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే కొత్త మోటారు ఏర్పాటు చేసి, పైపులైన్ మరమ్మతులు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. తాగునీరు వంటి ప్రాథమిక అవసరంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అనుమతి లేకుండా క్లినిక్ లు నడిపితే చర్యలు తప్పవు

- హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ చందు.




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం న్యూస్: ఏలాంటి అనుమతులు లేకుండా క్లినిక్లను నడిపిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. పట్టణంలోని సైరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను డాక్టర్ చందు ఆకస్మిక తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వహిస్తున్న వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా క్లినిక్ ను నడిపిస్తున్నారని ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా అధికారుల నుండి అనుమతులు తీసుకుంటే తప్ప క్లినిక్లను ఎవరు నడపకూడదని హెచ్చరించారు. జిల్లా అధికారుల నుండి అనుమతులు పొందే వరకు మూసివేయాలని అన్నారు. ఎలాంటి అనుమతులు లేని ఇలాంటి క్లినిక్ లో ప్రజలు ఎవరు కూడా వైద్యాన్ని తీసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, వెంట సబ్ యూనిట్ అధికారి, రాజేందర్ రాజు, సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ సేవలు మరువలేనివి ఓదెల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్)

కొండగట్టు నారాయణకు ప్రతిపట్ల శ్రద్ధాంజలి. నారాయణ సేవలు మరువల కొనియాడిన ఓదెలనాయి బ్రాహ్మణులు. ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో రాసమల్ల నారాయణ (కొండగట్టు నారాయణ)కు పెద్దకర్మ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులు కిషన్ ప్రసాద్ కు ఆడపడుచుకు మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా ఓదెల మల్లన్న నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ కొండగట్టు నారాయణకు ఎంతో పేరు ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి చుపరిచితుడు అని అన్నారు సంఘానికి నారాయణ చేసిన సేవలు అంతి%శీ%త కాదని అతని సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు చెరుకు రాజు ,సంఘం నాయకులు పాత్రికేయులు చెరుకు శంకరయ్య ,గ్రామ సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి, మాజీ అధ్యక్షులు చెరుకు మహేష్ ,సంఘం నాయకులు సూత్రాల మల్లయ్య ,సూత్రాల శంకరయ్య, సూత్రాల నరసయ్య ,చెరుపు సదానందం తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన పి.ఎస్.కె ఫౌండేషన్

- పి ఎస్ కే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం నిరుపేద కుటుంబాల ఆదుకోవడమే.
- పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్



కరీంనగర్/ జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం:

జమ్మికుంట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పేరుపై పిఎస్ కె ఫౌండేషన్ నిర్మించి ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆకలిని తీరుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను జమ్మికుంట పట్టణంలో నిర్వహిస్తున్నామని పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, నోట్ బుక్స్ పెన్నులను పి ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సాత్విక్ పటేల్ మాట్లాడుతూ మా నాన్న పేరు పై ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఆ ఫౌండేషన్ మా నాన్న జన్మదినం సందర్భంగా ఎంతోమంది కటిక నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఎంతోమంది ఆకలికి అలమటిస్తున్న పేద ప్రజల కడుపు నింపుతూ సామాన్య నిరుపేద కుటుంబాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులు బుక్స్ అందిస్తూ సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కటిక పేదరికంలో జీవిస్తున్న పేదలకు పిఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని సాత్విక్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ కె ఫౌండేషన్ టీం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం

- **బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 13/అక్షరం న్యూస్: స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్



జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు . అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు, కార్యకర్తలు విద్యార్థులు, యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్పి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని విశిష్ట వ్యక్తుల సమావేశం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక శారద నగర్ లోని విశ్వహిందూ పరిషత్ భవనంలో నగరంలోని సమాజంలోని విశిష్ట వ్యక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహ సంఘటన మంత్రి శ్రీవినాయక్ రావు దేశ్ పాండే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ హిందు సమాజంలోనీ ప్రతి ఒక్కరినీ హక్కున చేసుకుని ఉన్నత సమాజం అని పిలువబడే విశిష్ట వ్యక్తులు అయిన మీరు సహాయం చేయడంలో సమాజాన్ని సంఘటన చేయడంలో మీ వంతు పాత్ర ఉండాలని తెలిపారూ తనువుతో మనసూతో ధనముతో పని చేయాలని కోరుతున్నానని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా సమాజంలో మంచి పేరున్న మనము పేద హిందువులకి సహాయం చేస్తూ మన ధర్మాన్ని కాపాడటంలో పని చేయాలని అన్నారు. ధర్మ రక్షణలో సమయం కేటాయించాలని ధర్మ రక్షణ చేయబడితేనే మన యొక్క జీవన విధానం మన ఆచార వ్యవహారాలు పద్ధతులు సంస్కృతి సంప్రదాయాలు కాపాడబడతాయని అన్నారు. అనేక ఆలోచనలు కలిగిన మనము అనేక రూపాలలో ధర్మాన్ని చూడవచ్చునని అనేక పద్ధతులతో కాపాడవచ్చున్ని అన్నారు. మిమ్మల్ని అందరిని కలవడం సంతోషం ఉందని ఆనందం వ్యక్తం చేసారు.. విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నగరంలోని వివిధ వర్గాల ప్రముకులు పాల్గొన్నారు. వ్యాపార వర్గాలు కాంట్రాక్టరులు డాక్టర్లు లాయర్లు సామాజిక వ్యక్తులు పాల్గొన్నారు. పరిషత్ బాధ్యులు జిల్లా అధ్యక్షులు డా. స్వరూప్ కిరణ్ నాగుల మల్యాల సత్యం సంపత్ యాదవ్ అడిగొప్పుల రాజు మునిగాల సంపత్ మ్యాదగోని రవీందర్ వెంకట స్వామి రాజేశం లచ్చన్న శ్రీనివాస్ లింగన్న దిగంబర అజయ్ తిరుమల భవాని తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధికారులకు ట్యాబ్లు పంపిణీ

# చేసిన రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

క్షేత్ర స్థాయిలో ప్రజలకు మున్సిపల్ సర్వీసులు అందించడంలో వార్డు అధికారులు కీలక పాత్రనిర్వహించాల్సి ఉన్నందున సాంకేతిక సహకారం కొరకు ట్యాబ్ లు అందజేసినట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వార్డు అధికారులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జియో టాగింగ్ చేయడం , సర్వేల వివరాలు ఆన్ లైన్ లోనమోదు చేయడం , యాప్ లో సమస్యల పరిశీలన , పరిష్కారం వంటి బహుళ సేవలకు ఈ ట్యాబ్ లు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను వార్డు అధికారులకు స్వయంగా లేదా ఫోన్ ద్వారా దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో ఇచ్చిన నల్లా కనెక్షన్ వివరాలు ఫోటోలు , డాక్యుమెంట్ లు అమృతమ్ యాప్ లో నమోదు చేయడంపై వార్డు అధికారులకు పవర్ పాయింట్ ప్రెజె%శీ%టేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సూపరి%శీ%టెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక ప్రాంతంలో బెల్ట్ షాపులు, పర్మిట్ రూముల పై చర్యలు తీసుకోండి

- **ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ ఎస్ యువజన నాయకులు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో డిసెంబర్ 1వ తేది నుంచి నూతన షాపులు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ప్రస్తుతం వైన్ షాపులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను భవిష్యత్లో ఎదురుకాకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని గురువారం బి ఆర్ ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎక్సైజ్ అధికారులను కోరారు. ఎక్సైజ్ చట్టం 2012 రూల్ నెం.24, 25 ప్రకారం ప్రస్తుతం వైన్ షాపులకు అనుబంధం ఉన్న పర్మిట్ రూమ్ లను కొనసాగిస్తున్నారు. కానీ ఇవేవి నిబంధనల ప్రకారం కొనసాగడం లేదు. ఆహార పదార్థాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నా అన్నీ పర్మిట్ రూమ్లలో కిచెన్ నిర్వహిస్తున్నారు. అలాగే ఎక్సైజ్ శాఖ గోదావరిఖని సర్కిల్ పరిధిలో ఉన్న పట్టణాలు, గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎప్పుడు మద్యం కావాలన్నా మందు బాబులకు లభించే సౌకర్యవంతమైన వస్తువుగా మారిపోయింది. దీంతో పట్టణాల్లో, గ్రామాల్లో యువత అర్ధరాత్రి, తెల్లవారుజాము వరకు బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేస్తూ తాగుతూ రోడ్లపై చిందులు వేస్తున్నారు. దారిన వెళ్లే వారిపై అకారణంగా దాడులకు పాల్పడుతున్నారు. రోడ్లపై మద్యం సీసాలు పగుల గొడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారు. యువత భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. ఇదంతా కేవలం బెల్ట్ షాపుల నిర్వహణతోనే కొనసాగుతున్నది. బెల్ట్ షాపుల కట్టడితో ఇలాంటి అరాచకాలు 90శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నది. ప్రస్తుత ఎక్సైజ్ కాలంలో కొనసాగుతూ ప్రజా జీవనానికి ఇబ్బందిగా మారిన వైన్స్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్లను నూతన షాపులలో రద్దు చేసి, బెల్ట్ షాపులను మూసివేసి యువత భవిష్యత్తు ను కాపాడగలరని బి ఆర్ ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో కోరుతున్నానము. ఈ కార్యక్రమంలో మడిశెట్టి రవి,ఎండి, అతారుద్దీన్, బొట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, గిరీష్, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ అణుశక్తి రంగంలో కొత్త అడుగు

- **స్థల సేకరణ కోసం 16 రాష్ట్రాలతో చర్చలు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి స ఆవిర్భవించి 51 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా: కొత్త రంగంలోకి విస్తరిస్తుంది. దేశంలోని అగ్రశ్రేణి విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ లిమిటెడ్ అణుశక్తి రంగంలో తన ప్రస్థానాన్ని విస్తరించేందుకు పెద్ద ఎత్తున చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో కొత్త అణు విద్యుత్ ప్లాంట్ల కోసం తగిన ప్రదేశాల అన్వేషణ ప్రారంభమైంది. బిహార్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టులకు అనువైన స్థలాల ఎంపిక కొనసాగుతోంది. ఎన్టీపీసీ 2047 నాటికి సుమారు 30 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రాథమికంగా 700 మెగావాట్ల నుండి 1600 మెగావాట్ల సామర్థ్యంతో అణు రియాక్టర్ల ఏర్పాటు ప్రతిపాదన ఉంది. దేశీయంగా ఉన్న %ూ౧ఔ=% (ప్రెషరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్) ప్రాజెక్టులతో పాటు, భవిష్యత్తులో విదేశీ భాగస్వామ్యంతో అధిక సామర్థ్య రియాక్టర్లను కూడా అభివృద్ధి చేయాలని సంస్థ యోచిస్తోంది. ఈ ప్రాజెక్టులకు సుమారు ?4.5 లక్షల కోట్ల నుండి ?6 లక్షల కోట్ల వరకు భారీ పెట్టుబడులు అవసరమవుతాయని అంచనా. కేంద్ర ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం 2047 నాటికి భారతదేశం మొత్తం 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# వృద్ధులలో ఉత్సాహం నింపిన వినోద కార్యక్రమాలు

- అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవం భాగంగా ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఆటల పోటీలు, కేక్ కటింగ్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13: అక్షరం న్యూస్బీ

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల లో రెండవ రోజు సందర్భంగా గోదావరిఖని లోగల ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులు చురుకుగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించగా, అనంతరం వారికి స్నాక్స్ మరియు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో రామగుండం సీడీపీఓ అలేఖ్య పటేల్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ అరుణ, సీనియర్ అసిస్టెంట్ స్వరూప, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, ఈశ్వర కృప వృద్ధాశ్రమం ఆర్గనైజర్ పి.టి. స్వామి, డైరెక్టర్ మాధవరెడ్డి, సీతారామరాజు, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, సూపర్వైజర్లు, టీచర్లు, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 16 కొత్తగూడెంలో జరిగే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 13/ అక్షరం న్యూస్ :

నవంబర్ 16 (ఆదివారం) రోజున కొత్తగూడెం లో జరిగే "మెగా జాబ్ మేళా" కార్యక్రమము ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల కొత్తగూడెం క్లబ్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గం వరకు జరుగనుందనీ ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలనీ కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ పిలుపునిచ్చారు . ఈ జాబ్ మేళా ను ప్రారంభించేందుకు

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎన్ఎండి ఎన్.బలరాం ఐ.ఆర్.ఎస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు సూచన మేరకు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ రిప్రెసెంటేషన్ ద్వారా కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుందని, ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కావున కొత్తగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో నివాసం ఉంటున్న

నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై వారి జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.

## 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 13 /అక్షరం న్యూస్: సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

### కాంట్రాక్టు కార్మికుల పొట్ట కొట్టి వారి

# శ్రమను దోచుకుంటున్న సింగరేణి యాజమాన్యం

- రాష్ట్ర ప్రభుత్వానికి ,జాబ్ మేళాలకు వేల కోట్లు ఖర్చు
- సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలీ
- అమ్మకు అన్నం పెట్టడు చిన్నమ్మకు మాత్రం ఆభరణాలు ఇస్తాడు... అన్నట్లు ఉంది సింగరేణి యాజమాన్య వైఖరి
- యాజమాన్య లాభాలకు లేని సీలింగ్, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ఎందుకు..?
- ఈ.ఎస్.ఐ లో రూ 21 వేల సీలింగ్ ఎత్తివేయాలి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: బి మధు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 13 /అక్షరం న్యూస్ :

అమ్మకు అన్నం పెట్టడు చిన్నమ్మకు మాత్రం ఆభరణాలు ఇస్తాడు... అన్నట్లు సింగరేణి యాజమాన్య వైఖరి ఉందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్క పైసా జీతం పెంచకుండా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పొట్టను కొట్టి వారి శ్రమను దోచుకుంటున్న సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని మధు విమర్శించారు. స్థానిక మంచి కంటి భవన్లో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బి మధు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచకుండా పొట్టను కొట్టి వారి శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశలవారీగా ఉద్యమాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని, ఇదేమిటి అని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే నిధులు లేవని అప్పులు ఎక్కువ అవుతున్నాయని తదితర కుంటి సాకులతో దాటవేసే ప్రయత్నం చేసి కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు . రాష్ట్ర ప్రభుత్వానికి ,జాబ్ మేళాలకు, ఇతర ప్రభుత్వ సంస్థల అభివృద్ధికి, స్వచ్ఛంద సంస్థల పేరు మీద వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల ఐక్య పోరాటాల వల్ల సాధించుకున్న ఈఎస్ఐ సౌకర్యాన్ని మొగ్గలోనే తుంచే విధంగా 21 వేల సీలింగ్ ను సింగరేణి యాజమాన్యం వెంటనే ఆ సీలింగ్ ను ఎత్తివేసి అన్ని డిపార్ట్మెంట్ల సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 21 వేల రూపాయల సీలింగ్ను ఏర్పాటు చేసి ఈఎస్ఐ అమలు కాదని చెబుతున్న సింగరేణి యాజమాన్యం వెంటనే ఈఎస్ఐ అధికారులతో చర్చలు జరిపి సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ వర్తించేలా కృషి చేయాలని ఆయన అన్నారు. 2017లో కేంద్రంలోని బి.జెపి ప్రభుత్వం ఇఎస్ఐ అమలుకు వేతనం సీలింగ్ ను నిర్ణయించిందని గత 10 సంవత్సరాలుగా వేతనం సీలింగ్ ను మార్చ లేదని ఫలితంగా లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులు ఈ.ఎస్ ఐ సదుపాయాన్ని కోల్పోతున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం యాజమాన్యాలకు మేలు చేసే క్రమంలో బాగంగా కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం ఇస్.ఎస్.ఐ. , పి. ఎఫ్ , బోనస్ లోనై వున్న సీలింగ్ లను మార్చడం గాని తొలగించడం గాని గత 10 సంవత్సరాలుగా చేయలేదం లేదని ఆయన విమర్శించారు. యాజమాన్యాల లాభాల పై లేని సీలింగ్ కార్మికుల సంక్షేమానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం ఇఎస్ఐ , పిఎఫ్, ఇ.ఎస్.ఐ. బోనస్ లో పై వున్న సీలింగ్ లను ఎత్తి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు గిద్ద శ్యాం కుమార్, నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వీకే కోల్ మైన్ సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ

- కార్మికుల రక్షణను గాలికి వదిలేసిన వీకే కోల్ మైన్ సౌధ ఆఫ్ లోడింగి కంపెనీ
- కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న సౌధ కంపెనీ పై మండిపడ్డ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి : వి.మల్లికార్జున్ రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 13/అక్షరం న్యూస్ :కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న సౌధ కంపెనీ పై మండిపడ్డ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు. బుధవారం ఉదయం 9:30 గంటలకు మొదటి షిఫ్ట్ లో కాలంచెల్లిన, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని పోత లోడర్ పై గంప.అచ్చయ్య(35) అనే డ్రైవర్ లోడ్ తో వస్తుండగా అదుపుతప్పి పల్టీ పడింది దాంతో డ్రైవర్ కి తీవ్రగాయాలయ్యాయనీ, గాయాలపాలైన కాంట్రాక్ట్ కార్మికుడికి ఆక్సిడెంట్ రిపోర్ట్ రాయకుండా సింగరేణి ఆసుపత్రిలో వైద్యం అందించకుండా ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించడంతో సౌధ కంపెనీ పై తీవ్రస్థాయిలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ధ్వజమెత్తారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని కనీస రక్షణసూత్రాలు పాటించకుండా ఉత్పత్తిని ధ్యేయంగా పెట్టుకొని కార్మికుల ప్రాణాలతో సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ చేలగాటం ఆడుతుందనీ అన్నారు. వీకే కోల్ మైన్ ఆఫ్ లోడింగ్ క్వారీలో అదుపుతప్పి బోల్తాపడిన లోడర్ నెంబర్-11 కాలం చెల్లి పాతదని, ఆ లోడర్ కి ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేదని, కనీసం నంబర్ ప్లేట్ కూడా లేదని తెలిపారు. సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుడు విధులు నిర్వహించాలంటే కొన్ని నిబంధనలు ఉంటాయి వాటిని సైతం బేఖాతరు చేస్తూ సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ సదరు కాంట్రాక్టర్ నడుపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి ఆసుపత్రి నుండి మెడికల్ ఫిట్ సర్టిఫికెట్, మరియు సింగరేణి వీటిసి నందు శిక్షణపొంది అర్హతకలిగిన సర్టిఫికెట్ పొంది క్వారీ లో విధులు నిర్వహించాల్సింటుంది అవి ఏమి లేకుండా రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ నడిపిస్తుంది అని ఆరోపించారు. అదేవిధంగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అచ్చయ్య కి క్వారీ లో విధులు నిర్వహించడానికి ఎలాంటి అర్హత కలిగిన సర్టిఫికెట్స్ లేవని అందుకే ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా డిజిఎంఎస్ స్థాయి అధికారి జరిగిన ప్రమాదంపై అలాగే కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న ఇలాంటి సౌధ ఆఫ్ లోడింగ్ కంపెనీ పై ఒకసారి విచారణ జరిపి చర్యలు తీసుకోనీ కార్మికుల ప్రాణాలను కాపాడాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి పక్షాన డిమాండ్ చేశారు.

## గోదావరిఖని షాపింగ్ కాంప్లెక్స్ స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం గోదావరిఖని చౌరస్తా వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ, గోదావరిఖని నగర అభివృద్ధి దిశగా ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఈ షాపింగ్ కాంప్లెక్స్ పూర్తయిన తర్వాత ప్రజలకు వాణిజ్య సౌకర్యాలు మరింతగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు.అంతేకాకుండా, స్థానిక వ్యాపారులకు, చిన్న వ్యాపారస్తులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నగర ఆధునీకరణలో ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పెద్దల్లీ ప్రకాష్ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ పోనగంటి రాము



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన చెన్నవారి వివాహ వేడుకల్లో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్-శ్రీలత, మాజీ కౌన్సిలర్, పొనగంటి రాము-స్వప్న దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంద మహేందర్, ప్రముఖ వ్యాపారవేత్త పొనగంటి రాము తదితరులు పాల్గొన్నారు.



## పునర్ నిర్మించిన ఆలయాల్లో ఎమ్మెల్యే సతీమణి పూజలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూల్చివేయబడిన మైసమ్మ గుడులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సొంత ఖర్చుతో పునర్నిర్మించారు.ఆదేశాల మేరకు పనులు తక్షణమే ప్రారంభమై, కొత్తగా ఆకర్షణీయంగా గుడుల నిర్మాణం పూర్తయ్యింది. పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని శుభారంభం చేశారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, భక్తుల విశ్వాసం కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, మైసమ్మ ఆలయం పునర్నిర్మాణం ప్రజల ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.స్థానికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయ పునర్నిర్మాణం ఆయన ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, భక్తులు, బస్తి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ జూనియర్ బాలబాలికల ఎంపికలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబరు 13:

స్టేషన్ ఘనాపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకుల విద్యాలయంలో ఈ నెల 16న (ఆదివారం) ఉదయం 10.30 గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ జూనియర్ బాలబాలికల ఎంపికలు జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పొగుల సారంగపాణి, అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ కబడ్డీ క్రీడ ఎంపికలకు హాజరయ్యే బాలబాలికలు ఒరిజినల్ ఎస్ఎస్సి మెమోతో పాటు ఆధార్ కార్డుతో రావాలని, బాలురు 18 జనవరి 2006 తర్వాత, బాలికలు 29 డిసెంబరు 2005 తర్వాత జన్మించినవారై ఉండాలని అన్నారు. ఎంపికయిన బాలికలు 2 డిసెంబరు 2025 నుండి 4 డిసెంబరు 2025 వరకు నల్గొండ జిల్లాలో జరిగే కబడ్డీ జూనియర్ రాష్ట్ర స్థాయి టోర్నమెంటులో, బాలురు 5 డిసెంబరు 2025 నుండి 7 డిసెంబరు 2025 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మిగతా వివరాలకు 8328211430, 9010255898 ఫోన్ నెంబర్లను సంప్రదిం చాలన్ని కోరారు. కార్యక్రమంలో తోటకూరి గట్టయ్య, ఎదునూరి ఉప్పలయ్య, పిడి సాంబన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇటీవల మరణించిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఇంచార్జి దస్తగిరి కుటుంబ సభ్యులను గురువారం గోదావరిఖని శివాజీ నగర్ లోని వారి నివాసంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ పరామర్శించారు.దస్తగిరి గారి మరణం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఆదరిస్తూ ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పూదరి కుమార్ శ్యాంసుందర్ మాధవరావు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు పెద్దపల్లి జిల్లా మహాసభ లకు తరలిరావాలని కరపత్రాల పంపిణీ



జ్యోతినగర్ ఎన్టీపీసీ నవంబర్ 13

సిఐటియు పెద్దపెల్లి జిల్లా నాలుగో మహాసభలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 16న జరిగిన ఉన్నాయి మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఎన్టిపిసి గీర్ నెంబర్ 2 వద్ద కరపత్రాల పంపిణీ చేశారు .ఈ సందర్భంగా రామగుడం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒక సారి జరిగే మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలు సమీక్షించుకొని జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పరిష్కారానికి కార్యాచరణ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల జీవుల సవరణలో నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తున్నాయని జీవన విడుదల కార్మికుల హక్కుల రక్షణ కోసం సిఐటియు చేపట్ట పోయే ఉద్యమాల్లో కాంట్రాక్ట్ కార్మికులు బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఆర్ ఐ డబ్ల్యు ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు కాదది మల్లేష్ కోశాధికారి ఏ రమేష్, నాయకులు ఏం రవి, టి శ్రీ కాంత్ , తదితరులు పాల్గొన్నారు.

## కవి గాయకులు అందెశ్రీ కి నివాళులు అర్పించిన గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సహజ కవి ప్రజావాగ్గేయ కళాకారులు తెలంగాణ ఉద్యమ కళాకారులు, కవి,రచయిత, గాయకులు, డాక్టర్ అందెశ్రీ సంతాప సభను గురువారం గోదావరి ఖని కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘాం స్ఫూర్తి భవన్ లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఎంతో అద్భుతమైన గీతాలను రచించి ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన ఉద్యమ కళాకారులు అందెశ్రీ గారు ఇవే కాకుండ ఎన్నో సామాజిక చైతన్య గీతాలను, జానపద గీతాలను, కవిత రచనలను రచించినారు వారి యొక్క మరణం కళారంగానికి తెలంగాణ కళాకారులకు తీరనిలోటని వారు విషాదన్ని వెలిబుచ్చారు ఈ యొక్క సంతాప సభ లో ఆయన యొక్క గీతాలను ఆలపించి గుర్తు చేసుకున్నారు ఇంక ఈ కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి వాసు,సలహాదారులు కాసి పాక రాజమౌళి, సీనియర్ కళాకారులు రేణిగుంట రాజమౌళి, లేల్లెల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య గారు దుర్గం రాజేశ్వరరావు గారు నాగుల శ్రీనివాస్, నూకల మొండి,సంపత్ తదితరులు పాల్గొన్నారు

## తీవ్రంగా పెరుగుతున్న చలి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- శ్వాసకోస సంబంధిత, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.
- జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,
- వారం రోజుల్లో మరింత తగ్గనున్న ఉష్ణోగ్రతలు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం న్యూస్: చలికాలం ప్రారంభంలోనే తీవ్రస్థాయిలో చలి పెరిగిందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ . నవంబరు రెండో వారంలోనే ఇలా ఉంటే డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలలో తీవ్రస్థాయిలో పెరిగే అవకాశం ఉందని ప్రజలందరూ గమనించాలన్నారు. చలి తీవ్రత పెరుగుతుండడంతో జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులతో కూడిన సీజనల్ ఫ్లూ వ్యాప్తి చెందుతుందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్వాసకోస సంబంధిత, గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వారు వైద్యుల సలహాల మేరకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గర్భిణులు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, 65 సంవత్సరాలు పైన ఉన్న వృద్ధులు, రక్తహీనత, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్నవారు రాత్రి వేళల్లో అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని అన్నారు. ప్రతిరోజు ఉదయం కాచి వడబోసిన గోరువెచ్చని నీటిని తీసుకోవడంతోపాటు వేడి ఆహారాన్ని తీసుకోవాలని,చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. జలుబు జ్వరం తో బాధపడుతున్న ప్రజలు వెంటనే ఆస్పత్రుల్లో వైద్యులను సంప్రదించాలని అన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం టీజీ జేన్కో డైరెక్టర్ సివిల్ కు వినతిపత్రం అందజేత

- టీజీ జేన్కో డైరెక్టర్ సివిల్ డైరెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన టిఆర్.వీకే.ఎస్ జెన్కో కార్యదర్శి : ముత్యాల రాంబాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ .13/ అక్షరం న్యూస్: విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం టీజీ జేన్కో డైరెక్టర్ సివిల్ ను కలిసి వినతిపత్రం అందజేసిన టిఆర్.వీకే.ఎస్ జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు. గురువారం కేటీపీఎస్ కాంప్లెక్స్ పర్యటనకు విచ్చేసిన టీజీ జేన్కో డైరెక్టర్( సివిల్) ఏ. అజయ్ ని టిఆర్.వికె. ఎస్ జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముందుగా కేటీపీఎస్ 7వ దశ కు సుమారు 724 క్వార్టర్లు సాంక్షన్ చేసినందుకు టీజీ జేన్కో యాజమాన్యానికి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది. కేటీపీఎస్ 7వ దశ నందు క్వార్టర్లు హ్యాండ్ ఓవర్ చేసిన వారికి హెచ్.ఆర్.ఏ శాంక్షన్ చేయుటకు తగు ఆదేశాలు జారీ చేయమని కోరడం జరిగినది. కేటీపీఎస్ కాలనీలోని ప్రధాన రహదారులు మరియు అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 7వ దశ అకౌంట్స్ విభాగం వారికి నూతన బిల్డింగ్ నిర్మాణం చేయమని కోరడం జరిగినది. ఇట్టి సమస్యలపై డైరెక్టర్ అజయ్ స్పందిస్తూ హెచ్.ఆర్.ఏ సాంక్షన్ చేయుటకు తగు ఆదేశాలు జారీ చేస్తామని ,రోడ్ల మరమ్మతుకు ఎస్టిమేట్ శాంక్షన్ ఇవ్వడానికి తగు ఆదేశాలు జారీ చేస్తామని, కేటీపీఎస్ 7 వ దశ నూతన క్వార్టర్స్ నిర్మాణంతో పాటు అకౌంట్స్ విభాగం వారికి కూడా నూతన బిల్డింగ్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు ,జెన్కో అడిషనల్ కార్యదర్శి రాసూరి శ్రీనివాస్ ,జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీ ఆమీన్, కేటీపీఎస్ 7వ దశ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ కాలువ రవికుమార్ యాదవ్, నారందాసు వెంకటేశ్వర్లు, రీజినల్ నాయకులు దుంపటి శ్రీను, అజీజ్ ఖాన్, %వా%.సత్యం, సురేష్, కేటిపిఎస్ 5,6వ దశల రీజనల్ కోశాధికారి పప్పు విజయశంకర్ తదితరులు పాల్గొన్నార్ను

## దేవునిపల్లి జాతర ఆదాయం రూ.16.07 లక్షలు

- హుండీ లెక్కింపు ద్వారా రూ. 6,82,753 ఆదాయం
- ఈవో ముద్దసాని శంకర్



పెద్దపల్లి రూరల్ నవంబర్ 13 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లిలో గల శ్రీ లక్ష్మినృసింహస్వామి దేవాలయ జాతర ఆదాయం ఈ నెల 2నుంచి 10 వరకు జరిగిన విషయం తెలిసిందే. కాగా రథోత్సవం, బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ రకాల పద్దుల కింద రూ.16,07,215 లు సమకూరినట్లు ఈవో ముద్దసాని శంకర్ పేర్కొన్నారు. సేవా టికెట్ ల ద్వారా రూ.2,55,065, తైబజార్ ద్వారా రూ.68,400, వివిధ రకాల వేలం పాటల ద్వారా రూ.6,01,000, హుండీల ద్వారా రూ.6,82,753రతో మొత్తం రూ.16,07,215లు సమకూరాయన్నారు.

అలాగే నగల రూపంలో 3గ్రా.ల మిశ్రమ బంగారం, 365 గ్రా.ల మిశ్రమ వెండి మొక్కుబడుల ముడుపుల రూపంలో వచ్చినట్లు ఈవో వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో లెక్కింపు జరుగగా జాతర కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, మాజీ ఉపసర్పంచ్ బొక్కల సంతోష్, పలువురు అధికారులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 13/అక్షరం న్యూస్ :-డిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి దేవేందర్ రాజు ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలో మెంబర్షిప్ క్యాంపెనింగ్ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టి దేవేందర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని అలాగే ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బీముడు మాట్లాడుతూ 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కౌన్సిలర్ గంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు మరియు డిటిఎఫ్ కేసముద్రం మండల బాధ్యులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని రిటైర్ అవుతున్న ఉపాధ్యాయుల స్థానాల్లో ఎప్పటికప్పుడు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అథ్లెటిక్ ఉత్తమ ప్రతిభ కబరిసిన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్




ఓదెల పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలను ర్ మండల పరిషత్ పాఠశాల చదువుతున్న విద్యార్థిని శ్రావ్య శ్రీ సౌమ్యశ్రీ ని అభినందించిన ప్రిన్సిపాల్ బుధవారం కరీంనగర్ లో జరిగిన జోనల్ స్థాయి అథ్లెటిక్ మీట్ షాట్ పుట్ , అండర్ 17 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలనూరు పదవ తరగతి విద్యార్థిని లిరేండ్ల శ్రావ్యశ్రీలి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక జరిగింది అలాగే తన సోదరి రేండ్ల సౌమ్యశ్రీ కూడా జోనల్ స్థాయిలో షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో రెండింటిలోనూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భముగా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు రేండ్ల శ్రావ్యశ్రీని, రేండ్ల సౌమ్యశ్రీని అభినందించారు. విద్యార్థులకు చక్కని కోచింగ్ మరియు ప్రోత్సాహం అందించిన పిడి శ్ పూరెల్ల సదయ్య ని ఏ ఏ పి సి అధ్యక్షులు ,సభ్యులు ఎం ఓ బి ఎం కొలనూరు పూర్వ విద్యార్థుల సంఘము సభ్యులు. జీగురు ఐలయ్య దేవరకొండ సత్యం ,పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ సామ శంకర్ మాజీ ఎంపిటిసి. కారెంగుల శ్రీనివాస్ ,గ్రామస్తులు ప్రశంసించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కర్రె సంజీవరెడ్డి



ఓదెల పెద్దపల్లి నవంబర్ 13(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి పుల్ల సదయ్య, డాక్టర్ తాజ్,మాజీ సర్పంచ్ మటూరి వెంకటస్వామి, మద్దెల నరసయ్య సామ శంకర్ ఢిల్లీ కొల్లూరి కుమార్,చిన్నలా రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన మహిళ

ఓదెల పెద్దపల్లి నవంబర్13(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామానికి చెందిన రామినేని కనకమ్మ వయసు 67 జీవితంపై విరక్తి చెంది గుర్తు తెలియని పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఓదెలలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఓదెల గ్రామానికి చెందిన రామినేని కనకమ్మ గత కొన్ని రోజులుగా చెవులు సరిగా విని రాకపోవడం అదేవిధంగా కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగా లేక మానసికంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గుర్తుతెలియని పురుగుమందు 12.11 2025 నాడు ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగిన విషయం గమనించిన తన కుమారుడు హుటాహుటిన చికిత్స కోసం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం అందించడం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స పొందుతూ గురువారం వైద్యులు మృతి చెందిందని తెలిపారని మృతురాలు కుమారుడు రామినేని కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 13/అక్షరం న్యూస్ :-

నిన్న నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మండల విద్యావనరుల కేంద్రం నుండి పాఠశాలకు తరలిస్తుండగా జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుల ఘటనకు సంబంధించి బాధ్యులను చేస్తూ మండల విద్యావనరుల కేంద్రం సిబ్బందిని మరియు సిఆర్పిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గురువారం కేసముద్రం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ, ఎలాంటి విచారణ జరపకుండా, సంఘటనకు ఏమాత్రం సంబంధంలేని సమగ్ర శిక్షా ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగించడం అన్యాయమని, రెండు రోజుల క్రితం 825 మంది సిఆర్పిలకు విద్యాశాఖ కమీషనర్ గారు షోకాజ్ నోటీసు ఇవ్వడం కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం యొక్క వ్యతిరేక వైఖరి కనిపిస్తోందని, గత సంవత్సరం రెగ్యులర్ కోసం సమ్మె చేసిన సాకుతో ప్రభుత్వం మరియు అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, ఒత్తిడి చేస్తూ, సంబంధం లేని విషయాలకు సమగ్ర శిక్షా ఉద్యోగులను బాధ్యులను చేస్తూ మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఇప్పటికైనా వెంటనే టర్మినేషన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు వెన్ను బిక్షపతి, పత్తిపాక ఉపేందర్, బానోత్ బిక్షపతి పాల్గొనడం జరిగింది.

# ఎన్ టి పి సి రామగుండం నాలుగు దశాబ్దాల

# వెలుగు జిలుగుల ప్రయాణం ... నేడు 48వ ఆవిర్భావ దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

48 సంవత్సరాల క్రితం రామగుండంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశ విద్యుత్ అవసరాలు పెరుగుతూ పారిశ్రామికంగా ఎదుగుతున్న భారతదేశంలో 1975లో ఏర్పాటుచేసిన ఎన్టిపిసి లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ తన మొట్టమొదటి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ను రామగుండంలో నిర్మించడానికి సంకల్పించింది. 2100 మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించడానికి భూ సేకరణ చేసి ప్రణాళికల రూపొందించి దక్షిణ భారతదేశానికి విద్యుత్ ఉత్పత్తి అందించే దిశగా ఈ ప్రాజెక్టు ప్రారంభమైంది. 200 మెగావాట్ల మూడు యూనిట్లు 500 మెగావాట్ల మూడు యూనిట్లు మొత్తం 2100 మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కు 1978 నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా ఆనాటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయి శంకుస్థాపన చేశారు. రామగుండం పక్కనే సింగరేణి బొగ్గు గనులు, పక్కనుంచి ప్రవహించే గోదావరి నది శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల కారణంగా ఈ ప్రాంతంలో ఈ భారీ విద్యుత్ కర్మాగారం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు పదివేల ఎకరాల భూమిని ఈ ప్రాంతంలోని రైతులు నుంచి సేకరించారు. 1000 ఎకరాలలో మూడు టీఎంసీల రిజర్వాయర్ ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళ గోవాడ యు డామన్ రాష్ట్రాలకు ఈ రామగుండం నుంచి విద్యుత్ అందించడానికి ఏర్పాట్లు జరిగాయి. 440 కె. వి స్విచ్ యార్డ్ నుంచి హైటేషన్ లైన్లో ఏర్పాటుచేసి చంద్రపూర్ నాగార్జునసాగర్ హైదరాబాద్ ఖమ్మం మీదుగా విద్యుత్ ప్రసారం చేసేవారు. 2000 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు అధికారులతో ప్రారంభమైన రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని మొదటి 200 మెగావాట్ల యూనిట్ 1983, రెండు మూడు యూనిట్లు 1984లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాయి. రెండవ దశ కింద నిర్మించిన 500 మెగావాట్ల మూడు యూనిట్లలో 1988 నుంచి 89 వరకు నిర్మాణం పూర్తి చేసి విద్యుత్పత్తి ప్రారంభించారు. ఏడాదికి ఇరవై ఒక్క మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్పత్తి జరిగేది. దక్షిణ భారతదేశ మొత్తం రామగుండం ఎన్టిపిసి పైన ఆధారపడింది. రోజు సింగరేణి నుంచి 36 వేల టన్నుల బొగ్గు వినియోగించేవారు. ఒకప్పుడు శ్రీరాంసాగర్ నుంచి ప్రస్తుతం గోదావరి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రోజు రెండు టీఎంసీల నీరు సరఫరా అవుతుంది.15 సంవత్సరాల తర్వాత. ఈ ప్రాంతంలోని ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్తు వినియోగం పెరిగినందువల్ల 2004లో 500 మెగావాట్ల ఏడవ యూనిట్ ప్రారంభించారు. దాంతో ఎన్టీపీస రామగుండం 2600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగిన ఉంది. యూనిట్లలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ మంచి సాంకేతిక నైపుణ్యంతో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నీరాటంకంగా విద్యుత్ జనరేట్ అయింది. ప్రతి ఏటా వార్షిక మరమ్మత్తులు నిర్వహిస్తూ ఇలాంటి ఇబ్బందులు లేకుండా యూనిట్లను నడిపేవారు. ఎన్టిపిసి విద్యుత్ ఉత్పత్తి తోపాటు అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణకు దాదాపు 80 వేల చెట్లు నాటింది. మియా వాకి పద్ధతిలో ఒక చిట్టడవి కూడా నిర్మించింది. గత 14 సంవత్సరాలుగా సిఎస్ఆర కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యా వైద్యం శిక్షణ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అండగా ఉంటుంది. ఈ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి విడుదలయ్యే దాదాపు రోజు పదివేల టన్నుల బూడిదను 100% వినియోగిస్తూ పర్యావరణానికి ఆటంకం లేకుండా చూస్తోంది. బూడిద వినియోగంలో మొదటి స్థానంలో ఉన్న రామగుండం నుంచి అనేక సిమెంట్ కర్మాగరాలు, సిమెంట్ బ్రిక్ కంపెనీలు ఇతర రోడ్డు నిర్మాణ పనులు వ్యవసాయానికి పెద్ద పెద్ద గుంతలు లోయలు నింపే కార్యక్రమాలు ఈ బూడిదతో చేపట్టారు. ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన రామగుండం ఎన్టిపిసి లో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఒక టౌన్షిప్ ఏర్పాటు చేశారు. అధికారులు ఉద్యోగులు వేరువేరుగా కలిసి ఉండే ఈ టౌన్షిప్ లో పార్కులు ఆలయాలు షాపింగ్ కాంప్లెక్సు ఏకో పార్కులు తదితర అధునాతన సౌకర్యాలు కల్పించారు. అయితే 1978 నుంచి ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కర్మాగారం వచ్చినప్పటికీ ఉద్యోగ అవకాశాలు పెరగలేదు. ప్రతి ఏటా ఉద్యోగులు రిటైర్మెంట్ అవుతున్న గాని కొత్త నియామకాలు లేక 1800 మంది ఉద్యోగులు ఉండే రామగుండంలో ఇప్పుడు కేవలం 300 మంది మాత్రమే ఉన్నారు. అయితే కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య మాత్రం పెరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల కోసం విప్లవ సంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించి వారికి మంచి అలవెన్స్ లో ఇవ్వడానికి యాజమాన్యం ఇటు కాంట్రాక్టర్లతో ఒప్పందాలు చేసింది. దాంతో కాంట్రాక్టర్ మారిన కార్మికులకు ఉద్యోగానికి భరోసా ఉంది. అయితే భూ నిర్వాసితులకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఇంకా పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. రామగుండం ఎన్టిపిసి విస్తరణలో భాగంగా పది మెగావాట్ల గ్రౌండ్ సోలార్ ప్రాజెక్ట్, భారతదేశంలోనే మొట్టమొదటి 100 మెగావాట్ల నీటిలో తేలియాడే ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మించారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2016లో విభజన చట్టం ప్రకారం ఎనిమిది వందల మెగావాట్ల రెండు యూనిట్లను రామగుండం ఎన్టిపిసికి కేటాయించిన స్థలంలోనే నిర్మించారు. ఈ 1600 మెగావాట్ల విద్యుత్తు కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే చెందుతుంది. 800 మెగావాట్లమరో మూడు యూనిట్ల నిర్మాణానికి పర్యావరణాలు అనుమతలు బడ్జెట్ సమకూర్చుకున్నప్పటికీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వంతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదరకపోవడం వల్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అయితే ఈ రామగుండం ఎన్టిపిసి విడుదల చేసే కార్బన్ విషతుల్య వాయుల వల్ల ఈ ప్రాంతం వాతావరణ కాలుష్యంతో నిండి ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్ సిస్టం ప్లాంట్లను కూడా రామగుండంలో నిర్మించారు. దీనివల్ల కొంత కాలుష్యం తగ్గుముఖం పట్టింది. రామగుండంలో పని చేసే అధికారులకు ఉద్యోగులకు వేరువేరుగా యూనియన్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ యూనియన్లకు ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. గెలిచిన యూనియన్ తో యాజమాన్యం చర్చిస్తుంటుంది. వేతన సవరణ జరిపే జాతీయ ద్వైపాక్షిక కమిటీ లో జాతీయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని వేతన సవరణ రూపొందిస్తారు. నిరంతరం విద్యుత్ ఉత్పత్తిలో వేలాదిమంది కార్మికులు శ్రమిస్తూ ఉంటారు. ఉద్యోగులు అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి శ్రమశక్తి స్వర్మశక్తి అవార్డులు పొందారు.

40 సంవత్సరాల సుదీర్ఘ విద్యుత్తు థర్మల్ విద్యుత్తు వెలుగుల పయనానికి ప్రస్తుతం సౌర శక్తి అడ్డు తగులుతోంది. సాంప్రదాయ ఇంధన వనరులైన నీరు గాలి సూర్యరశ ద్వారా ఇప్పుడు అను విద్యుత్ కూడా ఎన్టిపిసి పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తూ ఉండడం వల్ల థర్మల్ విద్యుత్పత్తికి గండంగా మారింది. మంచి పిఎల్ఎఫ్ తో నడిచే రామగుండంలో గడిచిన రెండు నెలలుగా పిఎల్ఎఫ్ పడిపోతోది. ముందు ముందు అన్ని రాష్ట్రాల్లోనూ థర్మల్ విద్యుత్తుకు డిమాండ్ తగ్గిపోయే అవకాశం ఉంది. 48 సంవత్సరాల క్రితం రామగుండం రూపురేఖలు మార్చిన ఎన్ టి పి సి రామగుండం పవర్ స్టేషన్ మరో 15 సంవత్సరాలు మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 13/అక్షరం న్యూస్:

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ ముఖ్య అనుచరులు వీణవంక మాజీ సింగల్ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి కూతురు డా,,సుప్రియ - డా,,ఆదిత్య కిషోర్ ల వివాహం బుధవారం కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగింది. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు పెరవేన రమేష్ కుమారుడు అఖిల్ - దివ్య ల వివాహం జమ్మికుంట లోని యంపిఆర్ గార్డెన్ లో జరిగింది.ఈ నూతన వధూవరులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,ఇల్లందకుంట మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఈటల రాజేందర్ గారి పిఎ ఎదులాపురం నరేందర్,,బీజేపీ నాయకులు కొమ్ము అశోక్,బొంతల అమరేందర్ తదితరులు ఆశీర్వదించారు.

## భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-13 అక్షరం న్యూస్

భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నూతనంగా నిర్మించిన భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిత సెంటర్ కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పక్కన ఉన్న రేకుల షెడ్డు కూడా వినియోగించుకోవాలని అన్నారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాధికారి సురేందర్ కుమార్, ఐ.ఈ.ఆర్.పి సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 15న యూనిటీ మార్చ్ నిర్వహణ

- .... అదనపు కలెక్టర్ డి.వేణు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-13 అక్షరం న్యూస్‌బీ

నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చేపట్టిన వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా 763 గ్రామాలలో లియూనిటీ మార్చ్‌లి నిర్వహిస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు , ఎంపీ ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జిల్లాలోని అన్ని కళాశాలలకు యూనిటీ మార్చి పై సమాచారం అందించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. యూనిటీ మార్చి ప్రశాంతంగా జరిగే విధంగా అవసరమైన భద్రత కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ విద్యా సంస్థల్లో ఉన్న స్కౌట్, ఎన్.సి.సి బృందాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, నవంబర్ 15న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి జూనియర్ కళాశాల వరకు యూనిటీ మార్చి నిర్వహించడం జరుగుతుందని ,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,

అనంతరం అదనపు కలెక్టర్ యూనిటీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారులు సురేష్,వెంకట్ రాంబాబు,కళాశాల ప్రిన్సిపల్స్ రవీందర్ రెడ్డి, నీతా రెడ్డి, సీఐ.ప్రవీణ్ కుమార్, పీటీలు ఎన్ సి సి. అధికారి ధ్రువ కుమార్, సంబంధిత అధికారులు,పాత్రికేయులు , తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతమే

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష
- ధర్మ పోరాట దీక్షకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సంఘీభావం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,ప్రభుత్వం వెంటనే ఈ రిజర్వేషన్లను ఆమోదించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలనే ముఖ్య డిమాండ్‌తో గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జేఏసీ నాయకులు ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే,ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ పోరాటం కోసం గ్రామ స్థాయి వరకు అన్ని కమిటీలు వేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ ఉద్యమం తెలంగాణ పోరాటం,స్వాతంత్ర్య పోరాటం తరహాలో ఉంటుందని,ప్రతి ఇంటి నుంచి ఒక నాయకుడు తయారయ్యే విధంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.ఈ ధర్మ పోరాట దీక్షను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ ధర్మ పోరాట దీక్షలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,జిల్లా వైస్ చైర్మన్ కొండ సతీష్,జిల్లా మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న,జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమరయ్య యాదవ్, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్,బీసీ నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్, ఆకుల వివేక్ పటేల్, ఏ.రాజేందర్,కే.నవీన్ యాదవ్,డి.రామస్వామి తోపాటు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## గోపగోని మల్లేష్ గౌడ్ కు అత్యుత్తమ సేవా పురస్కారం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 13 అక్షరం న్యూస్

గోపగోని మల్లేష్ గౌడ్ గత 25 సంవత్సరాలుగా ప్రైవేటు విద్యారంగ సంస్థలలో కరీంనగర్ లో హాస్టల్ వార్డెన్ ఇన్చార్జిగా పనిచేస్తూ ది భారత్ స్కౌట్ %డ% గైడ్స్ అడ్వాన్స్ లెవెల్ శిక్షణ పొంది మరియు లీడ్ ఇండియా ట్రైనర్ గా శిక్షణ పొంది తను పనిచేస్తున్న విద్యాసంస్థలలోని విద్యార్థులకు స్కౌట్ మాస్టర్ గా లీడ్ ఇండియా ట్రైనర్ గా హాస్టల్ ఇన్చార్జిగా క్రమశిక్షణ, పట్టుదలతో దేశభక్తి దైవభక్తి తో కూడిన నిష్ణాతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ ప్రపంచంలో డాక్టర్స్, ఇంజనీర్స్, సాఫ్ట్వేర్స్ పోలీస్ మరియు రాజకీయ రంగాలలో వేలాదిమంది తమ విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలిపే దిశగా వారి కృషి ఎంతగానో ఉంది వారు వారి కన్న పిల్లల కన్నా హాస్టల్ విద్యార్థుల వద్ద ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తూ వారి సర్వతో మఖాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఇందుకుగాను గురుసు స్టూడెంట్స్ పేరెంట్స్ అనే ఆర్గనైజేషన్ వారు మరియు స్కై ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఈ నవంబర్ నెల 11న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యారంగంలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ విశిష్ట సేవలు అందించిన గోపగోని మల్లేష్ గౌడ్ సేవలను గుర్తించి సంస్థ జాతీయ అధ్యక్షులు గంగారపు మల్లేశం సుమలత మరియు ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ సౌగాని కొమరయ్య చేతుల మీదుగా వరల్డ్ బెస్ట్ గురు అవార్డు కరీంనగర్ కళాభారతిలో ఈనెల నవంబర్ 8,9,10,11,12,13, 14 తేదీలలో నిర్వహిస్తున్న విద్యా దినోత్సవం భారతదేశపు మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మరియు భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భాలను పురస్కరించుకొని అందిస్తున్న పురస్కారాలలో భాగంగా వారు నవంబర్ 12న బుధవారం రోజు సాయంత్రం జరిగిన కార్యక్రమాలలో భాగంగా అవార్డు అందించి శాలువాతో సత్కరించి సర్టిఫికెట్, జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గురుస్ స్టూడెంట్స్ పేరెంట్స్ సంస్థ ప్రతినిధులు అవధానుల మురళీకృష్ణ గున్నాల లక్ష్మణ్ ఎండి మౌలానా షేక్ ఫరీదా భాను శారద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు వీరికి ఈ పురస్కారం రావడం పట్ల శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ పెగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత- రమేష్ మరియు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు

## పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ... రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు
- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు బిల్లులు జమ
- 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 13 అక్షరం న్యూస్‌బీ

పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి వర్యులు శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి వర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూలితమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి అడవి సోమనపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 40 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని అన్నారు.అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంతిని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

**మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్**

తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్‌ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది.ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం?' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్‌ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్‌ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609